_విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.04.10.2018.

# ఈవ్‌టీజింగ్ చేస్తు పట్టుబడిన 52 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా రక్షక్ కేంద్రంలో కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు "మహిళా మిత్ర" ద్వారా శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను మహిళా రక్షక్ బృందాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ పరిధిల్లో ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడిన 52 మందిని మహిళా రక్షక్ బృందాలు అదుపులోకి తీసుకుని వారికి ది.04.10.2018న మహిళా రక్షణ కేంద్రంలో మహిళా పోలీస్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసిపి గారు మాట్లాడుతూ మరోసారి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని తెలియజేయడంతో పాటు ప్రస్తుత పరిస్థితులలో ఇంజినీరింగ్, డిగ్రీలు చదివే వారు కూడా సరియైన ఫౌండేషన్ లేక చదువులో వెనుకబడి పోతున్నారని, చదువు సరిగ్గా చదవకుండా కాలేజీల దగ్గర బాలికలను ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడుతున్నారని మరలా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదని హెచ్చరించి, చదువు ఇష్టం లేకపోతే తల్లి దండ్రులకు చెప్పి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిన్ దియాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకంలో చేరవలసినదిగా ఈ సందర్భంగా సూచించడం జరిగింది.

ముఖ్యంగా యువత పెడత్రోవను వదిలిపెట్టి మంచి పనులకు శ్రీకారం చుట్టాలని లేకపోతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు మరియు మహిళా మిత్ర సభ్యులు, మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --